# నగర పాలక సంస్థ కార్యాలయము మీర్ పేట్, రంగా రెడ్డి జిల్లా.

OFFICE OF THE MUNICIPAL CORPORATION MEERPET R.R. DIST

ఫైల్ నెం; 917 /ఎన్నికలు-న.పా.సం.మీ/2019, తేది: 03.12.2019

## "ముసాయిద ప్రకటన"

**విషయము:-** సాధారణ ఎన్నికలు – నగర్ పాలక సంస్థ మీర్ పేట్, రంగా రెడ్డి జిల్లా – ప్రభుత్వము ప్రకటించిన అధికారిక ప్రకటన ప్రకారముగా తేది. 03.12.2019 రోజున ముసాయిద వార్డుల విభజనను సిద్దము చేసి ప్రజా సమాచార నిమిత్తము ప్రకటించనైనది.

**సందర్భము:-** 1. తెలంగాణ పురపాలక సంఘాల చట్టము, 2019 ప్రకారము.
2.ప్రభుత్వ ఆదేశముల నెం. 795, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు, తేది. 03.12.2019.

-:ooOoo:-

ఇందుములముగా మీర్ పేట్ పట్టణ ప్రజలకు తెలియ చేయునది ఏమనగా తెలంగాణ పుర పాలక సంఘాల చట్టము, 2019 నందు ఆమోదించిన ప్రకారముగా మీర్ పేట్ నగర్ పాలక సంస్థ పరిధిని (46) వార్డులుగా ప్రభుత్వ ఆదేశము నెం. 795, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు, తేది.03.12.2019 జనాభా మరియు ఓటర్ల నిష్పత్తి ప్రాతిపదికన ప్రభుత్వ ఆదేశము నెం. 78, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు, తేది.29.06.2019 నియమ నిభంధనల ననుసరించి విభజించి, ముసాయిద ప్రతిపాదనలను తయారు చేయనైనది.

ఇందు వెంట జత పరిచిన నగర పాలక సంస్థ మీర్ పేట్ యొక్క (46) వార్డుల ముసాయిద వివరముల జాబితాను నగర పాలక సంస్థ మీర్ పేట్ కార్యాలయములో, జిల్లెల గూడ వార్డు కార్యాలయములో, శ్రీయుత కలెక్టర్, రంగా రెడ్డి జిల్లా కార్యాలయములో, రెవిన్యూ డివిజన్ అధికారి కందుకూర్ వారి కార్యాలయములో మరియు శ్రీయుత తహసిల్దార్ బాలపూర్ వారి కార్యాలయములో నోటిస్ బోర్డు పై ప్రజా సమాచారార్థము ప్రదర్శించనైనది.

కావున ఇట్టి వార్డుల ముసాయిద ప్రతిపాధనల పై పట్టణ ప్రజలకు ఏమైన అభ్యంతరములు, సూచనలు మరియు సలహాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలో అనగా తేది.09.12.2019 న సాయంత్రము 5.00 గంటల వరకు ఈ క్రింది సంతకము వారి కార్యాలయములో వ్రాతపూర్వకముగా అందజేయగలరని కోరడమైనది.

3/12

కమీషనర్,
నగర పాలక సంస్థ మీర్ పేట్,
రంగా రెడ్డి జిల్లా

COMMISSIONER
MUNICIPAL CORPORATION MEERPET